తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం | సూర్యాపేట | యాద్రాద్రి భువనగిరి

సోమవారం
11 ఆగష్టు 2025


పేజీలు : 8

Follow :




## పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం : బీరెల్లి సతీష్ రెడ్డి

**వేములపల్లి, ఆగస్టు 10(జనం సాక్షి):**
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రభుత్వం విశేష కృషి చేస్తుందని రావులపెంట కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బీరెల్లి సతీష్ రెడ్డి అన్నారు. వేములపల్లి మండలం రావులపెంట గ్రామానికి చెందిన పలువురు ,ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేటు ఆసుపత్రులలో చికిత్స చేయించుకున్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారం తో ఆర్థిక సాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి -బిఎల్ఆర్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి -సీఎంఆర్ఎఫ్ నుండి మంజూరు అయిన ఆర్థిక సహాయం చెక్కులను ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి సహాయనిధి పథకం సామాన్య మధ్య తరగతి ప్రజలకు వైద్య ఖర్చులకు అత్యవసర సర్జరీలకు ఎల్ఓసి లు అందించి ప్రాణలను కాపాడు తూ కోట్లాది రూపాయలను సహాయంగా అందజేస్తుంద న్నారు.ప్రజాసంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని, ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారులు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూసి వాగులో గల్లంతైన రామకృష్ణ మృతదేహం లభ్యం

### ఆమనగల్లు గ్రామంలో విషాద ఛాయలు
### కన్నీరుమున్నీరైన స్నేహితులు

**వేములపల్లి ఆగస్టు 10 (జనంసాక్షి):**

సరదాగా స్నేహితులతో కలిసి చేపలవేటకువెళ్లి ప్రమాదవశాత్తు మూసీ నది ప్రవాహంలో చిక్కుకొని గల్లంతైనవేములపల్లి మండలం ,ఆమనగల్లు గ్రామా నికిచెందిన మద్దెబోయిన రామ కృష్ణ మృతదేహం ఆదివారం సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామ సమీపంలోని మూసివాగులో లభ్యమైంది. శుక్రవారం స్నేహితులతో కలిసి చేపల వేటకు వెళ్లిన రామకృష్ణ మూసి వాగులో చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు మూసి నీటిలో పడి గల్లంతయ్యాడు. తన వెంట వెళ్ళిన స్నేహితులు రామకృష్ణ ను కాపాడడానికి శతవిధాల ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది.మూసీ నది వరద నీటి ప్రవాహంలో రామకృష్ణ కొట్టుకొని పోగా ఆచూకీ కోసం గ్రామస్తులు గాలింపు చర్యలు చేపట్టగా ఆదివారం ఆచూకీలభ్యం అయింది. మద్దెబోయిన రామకృష్ణ మూసినీటి ప్రవాహం లో కొట్టుకపోయి దుర్మరణం చెందాడని విషయం తెలియడంతో ఆమనగల్లు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రుల రోదనలు చూసి స్నేహితులు కన్నీటి పర్వతమయ్యారు. అందరితో కలిసి మెలిసి ఉండే రామకృష్ణ ఆకస్మిక మృతి పట్ల పలువురు దిగ్భ్రాంతి చెంది సంతాపం వ్యక్తం చేశారు .

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకత శీత్లా పండుగ

**కొండమల్లేపల్లి, ఆగస్టు 10 (జనంసాక్షి):**

గిరిజనులు ప్రతి ఏటా నిర్వహించే సీత్లాభవాని పండుగను మండల కేంద్రంలోని బంజారా భవన్ లో ఆదివారం బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో గిరిజనులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని పాడి పంటలు సంవృద్ధిగా పండాలని వర్షాలు సకాలంలో కురవాలని గిరిజన నాయకులు సీత్ల భవానీకి దూప దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అజ్మీరా రమేష్, బంజారా సేవా సంఘం మండల అధ్యక్షులు రామావత్ లాలు నాయక్, ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ సురేష్, మండల విద్యాధికారి నాగేశ్వరరావు, బంజారా సంఘం ఉద్యోగస్తులు, బావోజిలు, బంజారా సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతంరిజర్వేషన్లు కల్పించాలి

### మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన-శశిధర్ రెడ్డి

**వేములపల్లి, ఆగస్టు 10 (జనంసాక్షి):**

తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టి కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింప చేయాలని వేములపల్లి మండల ప్రజా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు పాదూరు గోవర్ధన – శశిధర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం వేములపల్లి మండలం మొల్కపట్నం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి గవర్నర్ కు పంపించడం జరిగిందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్ర ప్రభుత్వం పంపిన 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును యధావిధిగా అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చిరుమల బిక్షం, వై లింగయ్య, రాంబద్రయ్య ,ఎల్లయ్య , సోమయ్య, గోపి, బిక్షం, ఎల్లయ్య, లింగయ్య ,నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేటలో ఘనంగా బోనాల పండుగ

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలో ఆదివారం వైభవోపేతంగా బోనాల పండుగను నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ ఊర ముత్యాలమ్మ తల్లి దేవాలయంతో పాటు తిరుమలనగర్ లో గల ఖేచిరాగ్ మాదారం ముత్యాలమ్మ తల్లి దేవాలయాల్లో నిర్వహించిన బోనాల పండులో మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల నిర్వాహకులు, పూజారులు ఘనస్వాగతం పలికి సంప్రదాయ పద్దతిలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా దేవాలయాల్లో చిన్నారులు, పెద్దలు, మహిళలు సెల్ఫీలు దిగి సందడి చేశారు.



## వ్యవసాయ మార్కెట్ సదుపాయాలను మెరుగు పరుస్తాం

**చౌటుప్పల్, ఆగస్టు 10 (జనంసాక్షి):**
వ్యవసాయ మార్కెట్ సదుపాయాలను మరింతగా మెరుగు పరుస్తామని మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆదివారం పాలకవర్గ సాధారణ సమావేశం నిర్వహించారు.
సమావేశంలో మార్కెట్ యార్డ్ వెలుపల ఉన్న కమర్షియల్ షాపులను రీటెండర్ చేసి ఆదాయాన్ని పెంచాలని, మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానించారు. రైతుల సౌలభ్యం కోసం ఇటీవల సమకూర్చిన తార్పాలిన్లు, ధాన్యం ఆరబెట్టే యంత్రాన్ని పరిశీలించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ రఘుమారెడ్డి, మండల వ్యవసాయ అధికారి



నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోయ వెంకటేష్, కరంటోతు శంకర్ నాయక్, డిల్లి చంద్రకళ, మహమ్మద్ గౌస్ ఖాన్, చిమ్మల వెంకట్ రెడ్డి, పబ్బు శ్రీకాంత్ గౌడ్, మర్రి రాజి రెడ్డి, సూర్వి వెంకటేష్ గౌడ్, దాచేపల్లి విజయ్ కుమార్, గజ్జెల కృష్ణ మూర్తి, రవీందర్ రెడ్డి, పాల్గొన్నారు.

# ప్రజలందరిపై ముత్యాలమ్మ తల్లి దీవెనలు ఉండాలి

## ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
ప్రజలందరిపై ముత్యాలమ్మ తల్లి దీవెనలు ఉండాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఆదివారం బోనాల పండుగ సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని ఊర ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ కమిటి సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలందరు అమ్మవారి దయతో సంతోషంగా ఉండాలని అన్నారు. బోనాల పండుగ సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని తిరుమల నగర్ బి.మాధారం ముత్యాలమ్మ అమ్మవారిని, కూరగాయల మార్కెట్ లో కోట మైసమ్మ అమ్మవారిని, అంబేద్కర్ నగర్ ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా దేవాలయ కమిటీల సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతకు బోనాలు

**మిర్యాలగూడ, ఆగస్టు 10 ( జనంసాక్షి)**
రాష్ట్రం ఆవిర్భావ అనంతరం బోనాలను రాష్ట్ర పండుగ నిర్వహిస్తున్నారు. ప్రజలు తమకు ఇష్టమైన గ్రామదేవతలకు సమర్పించే నివేదనలే బోనాలు. అభంగాపురం గ్రామంలో రైతుల ఆధ్వర్యంలో ఆదివారం కార్తీకమాసం పురస్కరించుకొని గ్రామదేవతలకు భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవం నిర్వహించారు. గ్రామంలోని బొడ్రాయి వద్ద నుంచి బోనాలతో మహిళలు డప్పు చప్పులతో ఊరేగింపుగా ఊరగుంట కట్ట పై ఉన్న ముత్యాలమ్మ ఆలయానికి వెళ్లారు. అమ్మవారికి పూజలు చేసి బోనాలను నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఇది తెలంగాణ సాంప్రదాయాల ప్రత్యేకతను విశిష్టతను చాటి చెప్పే పండుగ శ్రావణం వచ్చిందంటే తెలంగాణలో అన్ని ప్రాంతాల్లో బోనాల సందడి నెలకొంటుంది ఎక్కడ చూసినా భక్తిశ్రద్ధలతో మహిళలు సమర్పించే బోనాలు దర్శనమిస్తాయి. ఈ కార్యక్రమంలో చిలిపి రెడ్డి నర్సిరెడ్డి రాయించి జానయ్య చిలిపి రెడ్డి ప్రభాకర్ రెడ్డి జిల్లాఎల్లయ్య చిలిపి రెడ్డి సైదిరెడ్డి రాయించు రవీందర్ కృష్ణ రెడ్డి కడియం సైదులు, కరుణాకర్ రాయంచు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాపూజీ నగర్‌లో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

**కొండమల్లేపల్లి, ఆగస్టు 10 (జనంసాక్షి):**
మండల పరిధిలోని కొల్ముంతల పహాడ్ గ్రామ పంచాయతీ బాపూజీ నగర్ లో ఆదివారం ప్రజలు పెద్ద ఎత్తున బోనాల పండగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బోనాల వేడుకలు బాపూజీ నగర్ యువనేత పసుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహిళలు, యువతులు, యువకులు, ప్రజలందరూ అత్యంత భక్తి శ్రద్దలతో మొదటగా బొడ్రాయికి బోనాలు సమర్పించి అనంతరం బొడ్రాయి వద్ద నుండి భారీ సంఖ్యలో మహిళా మణులు ప్రత్యేకంగా అలంకరించుకుని బోనాలతో ఊరేగింపుగా ముత్యాలమ్మ గుడి వరకు భాజా భజంత్రీలు, డీజే, డప్పు చప్పుళ్ళతో ముత్యాలమ్మ గుడి వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు, పాటలు, నృత్యాలు చేసుకుంటూ ముత్యాలమ్మ తల్లికి బోనాల సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుండి బాపూజీ నగర్ బొడ్రాయి, ముత్యాలమ్మ దేవాలయం వద్ద భక్తులతో కిటకిటలాడింది. బోనాల సందర్భంగా ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో ప్రజలందరూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ తల్లి చల్లని కరుణతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు పడి పంటలు బాగా పండాలని ప్రజలందరూ ఆయురారోగ్యంగా ఉండాలని గ్రామ ప్రజలందరికీ అమ్మవారి చల్లని దీవెనలు ఉండాలని మొక్కులు చెల్లించారు. బోనాల కార్యక్రమంలో బాపూజీ నగర్ ముఖ్యనాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.






# బీసీ బిల్లును వెంటనే అమలు చేయాలి

## సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

**మిర్యాలగూడ , ఆగస్టు 10 (జనంసాక్షి)**
బీసీ బిల్లును వెంటనే అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ బిల్లును అసెంబ్లీ లో ఆమోదించి కేంద్రానికి పంపాలని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి బీసీలకు న్యాయం చేయాలన్నారు. ముస్లిం, మైనార్టీలకు సాకు చూపి బిల్లును వ్యతిరేకించడం సరైనది కాదన్నారు. ముస్లిమ్ మైనారిటీలు కూడా చాలా వెనకబడి ఉన్నారని వారి అభివృద్ధికి ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో అన్ని పార్టీలు మద్దతు తెలపాలన్నారు. ప్రభుత్వాలు ద్వంద వైఖరి వీడి బిల్లు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, అయూబ్, సీనియర్ నాయకులు గాదె పద్మ, నాయకులు కోడిరెక్క మల్లయ్య, గోవర్ధనా,పిల్లుట్ల సైదులు,ఊర్మిళ, కరిమున్నిసా పాపిరెడ్డి, కరీం,నాగుల్ హుస్సేన్, వాదూద్, లక్ష్మీనారాయణ, కృష్ణయ్య, ఉన్నాం వెంకటేశ్వర్లు, రామారావు, వజీర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా నమోదును రైతులు త్వరగా వినియోగించుకోవాలి :శశాంక్

**చింతలపాలెం(జనంసాక్షి)**
05-06-2025 నాటికి భూభారతి పోర్టల్‌లో డిజిటల్ సైన్ చేసిన పట్టాదారుల వివరాలు మరియు కమిషనర్ ట్రైబల్ వెల్ఫేర్ నుండి అందిన ROFR పట్టు హోల్డర్ల వివరాలు ఆధారంగా పాత/కొత్త అర్హులైన రైతుల బీమా పునరుద్ధరణ/నమోదు జరుగుతుంది 18 నుండి 59 సంవత్సరాల వయస్సు (పుట్టిన తేదీ 14-08-1966 నుండి 14-08-2007 వరకు)ఉన్నవారు మాత్రమే అర్హులు. చివరి తేదీ ఈ నెల 12 వ తేదీ వరకు,రైతులు సకాలంలో వినియోగించు కోగలరని మండల వ్యవసాయ అధికారి శశాంక్ తెలిపారు. నమోదు కోసం రైతు తప్పక ఈ పత్రాలు ఒరిజినల్ మరియు జీరాక్స్ కాపీలను తీసుకురావాలి.

1. రైతు ఆధార్ కార్డు
2. భూమి పట్టా పాస్‌బుక్
3. నామినీ ఆధార్ కార్డు
4. రైతు బీమా నమోదు ఫారమ్,రైతు తప్పక హాజరు కావలెను,(వాట్సప్ ద్వారా కానీ ఇతర వ్యక్తుల ద్వారా డాక్యుమెంట్ పంపుతాము మేము చాలా దూరంలో ఉన్నాము ఇంత తక్కువ సమయంలో మేము రాలేము అని దయచేసి భీమ చేయండి అని అడగొద్దు రైతు తప్పక వొచ్చి సంతకం చేయాలి. భూమి కలిగి ఇంకా రైతు బీమా నమోదు చేయని రైతుల వివరాలు వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద అందుబాటులో ఉన్నాయి. కావున రైతులు దయచేసి సంబందిత చింతలపాలెం వ్యవసాయ క్లస్టర్ పరిధిలోని గ్రామాలు: అడ్లూర్,చింతలపాలెం,రేబల్లె,తమ్మారం, వెల్లటూరు వ్యవసాయ విస్తరణ అధికారి:డి. సంధ్య (8309205978),చింత్రియాల వ్యవసాయ క్లస్టర్ పరిధిలోని గ్రామాలు: చింత్రియాల వ్యవసాయ విస్తరణ అధికారి: పి.భవన్ (7780171512),దొండపాడు వ్యవసాయ క్లస్టర్ పరిధిలోని గ్రామాలు: దొండపాడు, గుడిమల్కాపురం, నెమలిపురి ,వజినేపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి:జె. దుర్గ భవాని (6281774142) వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించగలరు.

# ఎమ్మెల్యే సహకారంతో వార్డు సమస్యల పరిష్కారం



**కోదాడ , ఆగస్టు10( జనం సాక్షి):**
ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో కోదాడ పట్టణంలోని పలు వార్డులలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. ఆదివారం మున్సిపల్ అధికారులతో పట్టణంలోని 12వ వార్డు రామిరెడ్డి పాలెం లో రోడ్లకు ఇరువైపుల ఉన్న కంప చెట్లు పెరిగి ప్రజల వాహనాలకు రాకపోకలకు ఇబ్బందికరంగా ఉన్నందున వాటిని తొలగించే కార్యక్రమం చేపట్టామని వారు తెలిపారు వార్డు సమస్యలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా వార్డు ప్రజలు జాగ్రత్త పడాలని వారు సూచించారు వార్డులలో ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకు వస్తే ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు చందా నిర్మల రావెళ్ల కృష్ణారావు వేమూరి విద్యాసాగర్ చామర్తి బ్రహ్మం కాజా అనిల్ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత వస్తువులు విక్రయిస్తే చర్యలు తప్పవు

### సిఐ మన్మధ కుమార్



**చౌటుప్పల్, ఆగస్టు 10 (జనం సాక్షి):**
నిషేధిత వస్తువులు విక్రయిస్తే చర్యలు తప్పవని సీఐ మన్మధ కుమార్ అన్నారు.పట్టణ కేంద్రంలో ఆదివారం వివిధ కిరాణా,పాన్ షాపులపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వం నిషేధించిన పాన్ మసాలాలు,గుట్కాలు,సిగరెట్లు వంటి ప్రజారోగ్యానికి హానికరమైన వస్తువులు విక్రయిస్తున్నారని అందిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి పట్టుకున్నారు.స్థానిక మదీనా పాన్ షాప్ లో విక్రయిస్తున్న నిషేధిత వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా సీఐ మన్మధ కుమార్ మాట్లాడుతూ, ప్రజారోగ్యానికి హానికరమైన పాన్ మసాలాలు, గుట్కాలు, సిగరెట్లు విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్వాధీనం చేసిన వస్తువులను సీజ్ చేసి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైతు బీమా కోసం అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలి



### మండల వ్యవసాయ అధికారి మారబోయిన శివరామ్ కుమార్

**మాడ్గులపల్లి, ఆగస్టు 10 (జనంసాక్షి):**
మండలంలో కొత్తగా వ్యవసాయ భూముల పాస్ పుస్తకాలు పొందిన రైతులు 2025 సంవత్సరానికి గాను రైతు బీమా పొందుటకు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మారబోయిన శివరామ్ కుమార్ తెలిపారు. కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం పొందిన రైతులు వివరాలను ఆయా గ్రామాలలోని సోషల్ మీడియా వాట్సప్ గ్రూపులలో పంపించడం జరిగిందన్నారు. జాబితాలో ఉన్న రైతులు సకాలంలో సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు బీమా నమోదు చేసుకునే రైతులు తమ ఆధార్ కార్డు,నామిని ఆధార్ కార్డు,పట్టేదారు పాసుపుస్తకం,అప్లికేషన్ ఫామ్ ను సంబంధిత క్లస్టర్ లోని రైతు వేదిక వద్దకు నేరుగా తీసుకొని వచ్చి రైతుబిమాను పొందాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గుర్రంపోడు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా ఎడవల్లి రమేష్ ఎన్నిక



**గుర్రంపోడు: ఆగస్టు 10 (జనంసాక్షి)**
గుర్రంపోడు మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన ఎడవల్లి రమేష్ ఎన్నికయ్యారు. ఆదివారం ధర్వేశిపురం లో ఏర్పాటు చేసిన మీడియా మిత్రుల సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా గౌరవాధ్యక్షులుగా రావుల వెంకటనారాయణ గౌడ్, అధ్యక్షులుగా ఎడవల్లి రమేష్, ప్రధాన కార్యదర్శిగా కోత్త నాగరాజు, ఉపాధ్యక్షులుగా దోటి గణేష్, బైరెడ్డి రమేష్ ,కోశాధికారిగా బోయపల్లి సైదులు గౌడ్, సంయుక్త కార్యదర్శి పాలడుగు శ్రీధర్, సహాయ కార్యదర్శి వెంకటాపురం శ్రీను, ప్రచార కార్యదర్శిగా వద్దిరెడ్డి శివారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పోలేపల్లి శేఖర్, కొండపల్లి గిరి , ముష్టిపల్లి .లింగస్వామి ,ఎన్నుకున్నారు.పరమేష్, ఐతరాజు నాగరాజు, దాము యాలాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక బోనాలు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
బోనాల పండుగ సందర్భంగా ఆదివారం సూర్యాపేట పట్టణంలోని ఊర ముత్యాలమ్మ గుడిలో అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక బోనాలు అని అన్నారు.ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు, కృపాకటాక్షాలు ఉండాలని అన్నారు.ప్రజల శ్రేయస్సు, రాష్ట్ర అభివృద్ధి, సౌభాగ్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



## ఘనంగా ముత్యాలమ్మ తల్లి బోనాల జాతర



**చింతలపాలెం (జనంసాక్షి)**
సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామంలో ఉన్న ముత్యాలమ్మ తల్లి బోనాల జాతర ఆదివారం అంగరంగ వైభవంగా మేళతాలలతో భారీ ప్రభాలతో ఘనంగా భక్తుల బోనాలు, మొక్కుబడులు స్వామికి సమర్పించారు,గ్రామ పెద్దకాపులను ఆలయ కమిటీ తరఫున సత్కరించారు మరియు ప్రభలు కట్టిన ప్రతి ఒక్క యజమానికి షీల్డ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి,గ్రామ పెద్ద కాపులు, మహిళలు, యువకులు, పిల్లలు అధికసంఖ్యలో వచ్చారు.



## శరీర దానంతో కోటయ్య సజీవుడు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
స్వాతంత్ర్య సమరయోధులు టంగుటూరు కోటయ్య వయోభారంతో మృతి చెందారు.కోటయ్య మరణం పట్ల స్పందన అవయవ దాన సేవా సంస్థ ప్రగాఢ సంతాపాన్ని తెలిపింది.ఈ సందర్భంగా టంగుటూరు కోటయ్య పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యుల అనుమతితో స్పందన సేవా సంస్థకు అప్పగించగా, వారు వైద్య విద్యార్థుల పరిశోధన నిమిత్తం కోటయ్య మృతదేహాన్ని దిండిగల్ అరుంధతి వైద్య కళాశాలకు అందజేశారు.స్పందన సేవా సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు గుండా రమేష్, మిట్ట కోల కోటయ్య, కోశాధికారి హనుమాన్, పిచ్చిరెడ్డి, సంస్థ సభ్యులు శ్రీనివాసులు ఘన నివాళులు అర్పించారు.గుండా రమేష్ మాట్లాడుతూ కోటయ్య జీవించి ఉన్నంతకాలం దేశం కొరకు పోరాడి స్వాతంత్ర సమరయోధునిగా సేవలందించారని, పలు సామాజిక సంస్థల ద్వారా త్యాగనిరతిని ప్రదర్శిస్తూ, నేడు మరణానంతరం సహితం తన పార్టీవదేహాన్ని దానం చేయడం ద్వారా అందరి హృదయాల్లో సజీవంగా నిలిచిపోయారని అన్నారు.

# రాబోయే స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి



**ఖమ్మం, (జనంసాక్షి):** బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఖమ్మం పట్టణం నందు జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దార్ల శివరాజ్, జిల్లా ఇంచార్జ్ మేకతోటి పుల్లయ్య హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన మహా పురుషులైన మహాత్మ జ్యోతిరావు పూలే, చత్రపతి సాహు జి మహారాజ్, నారాయణ గురు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు మాన్యశ్రీ కాన్షీరామ్ గార్ల సిద్ధాంతాలను జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామానా బోధించి బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేయాలని ముఖ్య నాయకులకు పిలుపునిచ్చారు. అదేవిధంగా త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని అన్నారు. జిల్లా లో 85% ఉన్నటు వంటి బహుజనులు అందరూ ఏకమై ఖమ్మం జిల్లాను ఆధిపత్య వర్గాల నుండి విముక్తి కల్పించాలని అన్నారు. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం ద్వారా భారత రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉన్నది, భారత రాజ్యాంగం రక్షించబడాలి అంటే బహుజనుల ఆశాజ్యోతి, భారతదేశపు ఉక్కు మహిళ కుమారి మాయావతి గారి నాయకత్వాన పెద్ద ఎత్తున ఉద్యమం చేయవలసిన అవసరం ఉందని అన్నారు. అనంతరం బహుజన్ సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు గా అడ్వకేట్ వేల్పుల రామయ్య ను నియమించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మేకతోటి పుల్లయ్య, జిల్లా కార్యదర్శులు దారేల్లి రమేష్, కె.నాగరాజు, నాయకులు ఎన్నబోయిన రమేష్ యాదవ్,ఆధురి కోటయ్య, నల్లగట్టు శంకర్, మంద. అర్జున్ రావు,శీలం రామకృష్ణ యాదవ్,తంబర్ల నరసింహారావు,బానోత్ రాంబాబు నాయక్,బొగ లలిత,బంక వీరభద్రం, హతీరం నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

**కల్లూరు ఆగస్టు 10(జనం సాక్షి)..**

కల్లూరు మండల పరిధిలో ని కొర్లగూడెం, ఎర్ర బోయినపల్లి గ్రామాల్లో ఆదివారం జరిగిన పలు వివాహాశుభకార్యాలకు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై దయానంద్, కల్లూరుఏఎంసీ చైర్మన్ భాగం నీరజా చౌదరి తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. కల్లూరు మండలం, కోర్లగూడెం గ్రామ వాస్తవులు గుంజి భూషణం, తిరుపతమ్మ దంపతుల కుమార్తె చి :స్వాతి .వరుడు శ్రీహర్ష వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా ఎర్రబోనిపల్లి గ్రామ వాస్తవులు దొడ్డపునేని శ్రీనివాస్ – శ్రీ లక్ష్మీ దంపతుల కుమారుడురామకృష్ణ వివాహం వధువు నవ్య వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## మరణించిన రమేష్ కు యూనియన్ సభ్యులు కుటుంబానికి చేయూత

**దమ్మపేట ఆగస్టు 10 (జనంసాక్షి):** దమ్మపేట మండలం మందలపల్లి గ్రామానికి చెందిన డ్రిప్ టెక్నీషియన్ పాలాటి రమేష్ కొద్ది రోజుల క్రితం మరణించగా యూనియన్ సభ్యులు కుటుంబానికి చేయూతగా ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. తమ తోటి మిత్రుడు యూనియన్ సభ్యుడు రమేష్ మరణ వార్తను విన్న యూనియన్ సభ్యులు కుటుంబ అవసరాల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేసి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బలుసు గోపి,బుర్ల సత్యనారాయణ,వెంకటరత్నం, సత్తిబాబు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ కాలనీ సమస్యలను ఎమ్మెల్యే చొరవతో పరిష్కరిస్తాం వస్తువుల సాయికిరణ్

**భువనగిరి, ఆగస్టు 10(జనం సాక్షి)**

భువనగిరి అర్బన్ కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి ఆధ్వర్యంలో వార్డులో రాత్రి 3గంటలకు సిద్ధిక్ దగ్గర పెద్ద వేప చెట్టు కూలి హెచ్ టి లైన్ ట్రాన్స్ఫార్మర్ పైన పడి కరెంటు పోవడంతో అందరికీ ఇబ్బంది కలిగింది. కావున కరెంట్ కలెక్షన్ ఇప్పించి రోడ్డుకు అడ్డుగా ఉన్న వేపచెట్టుని తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా వార్డ్ అధ్యక్షులు సాయి మాట్లాడు తు అర్బన్ కాలనీ సమస్య ఎమ్మెల్యే దృష్టి కి తీసుకోని వెళతాం అని హమి ఇవ్వడం జరిగింది. వార్డ్ లోని కరెంట్ మరియు డ్రైనేజీ, రోడ్ సమస్యలను పూర్తిగా పరిష్కారిస్తాం అని తెలిపారు.

# బోనం తల్లికి భోగభాగ్యాలు మాకు

- సంబురంగా ముత్యాలమ్మ బోనాల వేడుకలు
- ఆటపాటలతో సందడిగా మారిన పల్లెలు



**ఖమ్మం రూరల్, ఆగష్టు 10 (జనంసాక్షి)** బోనం తల్లికి భోగభాగ్యాలు మాకు ఇవ్వు అంటూ ఖమ్మం రూరల్ మండలం ఏదిలాపురం మున్సిపాలిటీలో ఘనంగా ఆడపడుచులు ముత్యాలమ్మ బోనాల వేడుకల్లో పాల్గొన్నారు శ్రావణమాసం మూడవ ఆదివారం ప్రతి ఒక్కరికి సెంటిమెంట్ కావడంతో రూరల్ గ్రామంలోని ప్రతి వాడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి డివిజన్లో ముత్యాలమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయుడుపేట ఇందిరమ్మ కాలనీ గుర్రాలపాడు తెల్లారిపల్లి రెడ్డిపల్లి సత్య నారాయణపురం, ఏం.వీ.పాలెం, తదితర ప్రాంతాలలో పెద్ద ఎత్తున మహిళలు ఉదయం నుంచి సాయంత్రం వరకు బోనా లతో ముత్యాలమ్మ దేవాలయం కు వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు వేట పోతులు కోళ్లను అమ్మవారికి బలి ఇచ్చి తమ ఇష్టం మొక్కులు చెల్లించుకుని అమ్మవారికి అమ్మవారి దర్శించుకున్నారు డీజే ఆటపాటలతో ప్రతి గ్రామంలో బోనాల జాతర కొనసాగింది అనంతరం కళ్ళు కావడీలు యాటపోతులు కోళ్లను దేవాలయాలు చుట్టూ తిప్పుతూ భక్తులు అమ్మవారికి బలిచ్చారు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎక్కడ చూసినా బోనాల వేడుకలతో పల్లెలు సందడిగా మారాయి ఇతర గ్రామాలనుంచి వచ్చిన స్నేహితులు బంధువులతో గ్రామాలు జన సందోహంతో కిటకిటలాడాయి అటు మండలం ఇటు మున్సిపాలిటీలో ముత్యాలమ్మ బోనాల వేడుకలు ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు సంబంధిత అధికారులు ఊపిరి పిలుచుకున్నారు.



## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



**బూర్గంపహాడ్ ఆగష్టు 10 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం పరామర్శించారు. తొలుత మండల పరిధిలోని సోంపల్లి పంచాయతీ బుడ్డగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తాటి వీరాంజనేయులు కుమార్తె అఖిల ఇటీవల అకాలమరణం చెందడంతో వీరాంజనేయులు కుటుంబాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరామర్శించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి కుటుంబానికి ధైర్యం చెప్పారు. అదేవిధంగా మండల పరిధి లోని మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన కర్నాటి పవన్కుమార్ను పాయం పరామర్శించారు. పవన్ కాలుకు సర్జరీ జరగడంతో విషయం తెలుసుకున్న ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి కుటుంబసభ్యులకు ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మినారాయణరెడ్డి, బిజ్జం వెంకట్రామి రెడ్డి, ఎర్రగొర్ల శ్రీనివాసరావు, నంద్యాల కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.





## హాస్పిటల్స్ లో అనారోగ్య బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట ఆగస్టు 10(జనం సాక్షి)..**

హైదరాబాద్ నిమ్స్,గాంధీ హాస్పిటల్,నిలోఫర్ హాస్పిటల్ లో ఉన్న అనారోగ్య బాధితులను ఎల్వోసీ ద్వారా ఉచిత ట్రీట్మెంట్ అందేలా చేస్తా ధైర్యంగా ఉండండి అంటూ అభయమిస్తూ ధైర్యం కల్పించిన అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ,ఈ క్రమంలో సొంత నియోజకవర్గం ముకలపల్లి మండలం మాదారం గ్రామానికిసంబందించిన నాగమణి,రాసన్నపేట గ్రామానికి చెందిన దుర్గమ్మ,సున్నం ప్రసాద్ కుమారుడు,అశ్వరావుపేట మండలం ఆసుపాక గ్రామానికి చెందిన కొప్పుల చిట్టి బాబు,వివిధ అనారోగ్య సమస్యలతో హైదరాబాద్ ఆసుపత్రిలో వైద్యం పొందుతుండగా వారిని పరామర్శించి ప్రస్తుత వారి ఆరోగ్య వివరాలు పరిశీలించి ధైర్యంగా ఉండాలని సూచించారు.ట్రీట్మెంట్ వైద్యఖర్చుల కోసం భయపడవద్దు(లెటర్ ఆఫ్ క్రెడిట్)ద్వారా పూర్తి చికిత్స ఉచితంగా అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో భారీ స్కాం!

**తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి డబ్బులు స్వాహా**

**సెక్రటేరియట్ అధికారి ప్రమేయం పై విచారణ**

**కోదాడ, ఆగస్టు 10( జనంసాక్షి):**

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ లో భారీ స్కాం చోటు చేసుకుంది. గత ప్రభుత్వంలో కోదాడ మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకుడిగా పనిచేసిన వ్యక్తి, మరికొందరు కలిసి స్కాం కు పాల్పడినట్లు తెలుస్తుంది. 2020-21 సంవత్సరంలో 50 మంది వరకు వివిధ అనారోగ్య కారణాల వలన ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. దీనిని ఆసరాగా తీసుకొని నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి అసలు లబ్ధిదారులైన వ్యక్తులకు చెక్కుల పంపిణీ చేయకుండా, వారి ఇంటి పేర్లతో సరిపడేవేరొక వ్యక్తులకు సీఎంఆర్ఎఫ్ మొత్తాన్ని తమ ఖాతాలో జమ చేసుకున్నట్లు తెలుస్తుంది. ఈ వ్యవహారంలో సెక్రటేరియట్ లో ఒక అధికారి ప్రమేయం ఉన్నట్లు తెలుస్తోంది. చెక్కులు రానివారు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు ప్రాథమిక విచారణ చేపట్టారు. ఈ భారీ స్కాం వ్యవహారాన్ని బట్ట బయలు చేయుటకు పోలీసులు విచారణ వేగవంతం చేశారు



# అత్యాధునిక మిషన్ తో అల్ట్రా సౌండ్ స్కాన్ సేవలు

**ఐశ్వర్య స్కానింగ్ సెంటర్ ను ఆదరించాలి:డాక్టర్ కె.ఐశ్వర్య**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
అత్యాధునిక సాంసంగ్ వీ8 అల్ట్రా సౌండ్ మిషన్ తో తాము అందించే స్కానింగ్ సేవలను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని ఐశ్వర్య స్కానింగ్ సెంటర్ డాక్టర్ కె.ఐశ్వర్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ రోడ్డు నెంబర్ వన్ లో డాక్టర్ కె.ఐశ్వర్య ఎంబిబిఎస్ ఎండీ రేడియాలజీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐశ్వర్య స్కానింగ్ సెంటర్ ను డాక్టర్ రాజ్ కుమార్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ రకాల వైద్య పరిస్థితులను నిర్ధారించడానికి, చికిత్స ప్రణాళికను రూపొందించడానికి స్కానింగ్ సహాయపడు తుందని అన్నారు.తమ స్కానింగ్ సెంటర్ లో అన్ని రకాల అల్ట్రా సౌండ్ స్కానింగ్ టెస్టులు చేయనున్నట్లు తెలిపారు. సూర్యాపేటలో అత్యాధునిక సాంసంగ్ వీ8 అల్ట్రా సౌండ్ మిషన్ తో స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు.అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేలా తాము నూతనంగా ఏర్పాటు చేసిన ఐశ్వర్య స్కానింగ్ సెంటర్ ను ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజ్ కుమార్ గౌడ్, కుక్కడపు శ్రీనివాస్, మానసాని రామ్మూర్తి, మేనేజ్మెంట్ మానుపురి సాయి కుమార్,పులి అచ్యుత రామశర్మ, పులి రోహిత్ శర్మ, శివ, పూజ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి క్రీడాకారుడు జాతీయ స్థాయికి ఎదగాలి!



**కోదాడ, ఆగస్ట్ 10 (జనంసాక్షి):**
యువత తాము ఎంచుకున్న క్రీడలలో రాణించి జాతీయస్థాయిలో కోదాడ ప్రాంతానికి పేరు తీసుకురావాలని కోదాడ బార్ అసోసి యేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో కోదాడ వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి ఇన్విటేషన్ వాలీ బాల్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్ దాతలు వేనేపల్లి శ్రీనివాసరావు మహేంద్ర కుమార రెవెన్యూ అధికారి జానకిరామ్ రెడ్డి అధ్యాపకులు మంద శ్రీనివాసరావు ఈదుల కృష్ణయ్య ఎక్సైజ్ అధికారి ఎండి ఖలీల్ భాయ్ పిడి విశ్వజ్ఞచారి జాతీయ వాలిబాల్ క్రీడాకారులు పంది కళ్యాణ్ పిడి వాలీబాల్ క్రీడాకాలు సతీష్ గోపి క్రీడాకారులు పాల్గొన్నారు.



## అనాథలుగా మారిన ఆడపిల్లలకు ఆర్థిక సహాయం ఎన్నారై..అరుణ్ కుమార్

**తుంగతుర్తి ఆగస్టు 10 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోని కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన తడకమళ్ళ వెంకన్న అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. వెంకన్న భార్య రాములమ్మ మూడు సంవత్సరాల క్రితం కన్ను మూశారు. వారి ఇద్దరు ఆడపిల్లలు అనాథలుగా మారడంతో మండల కేంద్రానికి చెందిన ఎన్నారై పెద్దబోయిన అరుణ్ కుమార్ రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఆదివారం అరుణ్ మిత్ర బృందం ఆధ్వర్యంలో అనాథ ఆడపిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ కు తమను ఆదుకున్నందుకు అనాథ ఆడపిల్లలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపగాని రమేష్ గౌడ్, పెద్దబోయిన అజయ్ కుమార్, గోపగాని శ్రీను, కోల సతీష్, తడకమళ్ళ రవికుమార్, బొజ్జ సాయి కిరణ్, పోలేపల్లి అశోక్, కటకం లోకేష్, శివ, మల్లికార్జున్, శ్రీకాంత్, మనోజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపూరి గ్రామంలో ఘనంగా వన మహోత్సవం..



**తుంగతుర్తి ఆగస్టు 10 (జనంసాక్షి)**
తిరుమలగిరి మండల పరిధిలోని గుండెపురి గ్రామంలో ఆదివారం గ్రామస్తులు ఘనంగా వన మహోత్సవం నిర్వహించారు. సందర్భంగా కుల మతాలకు అతీతంగా శ్రీ కంఠమహేశ్వర స్వామి వనములోకి గ్రామ ప్రజలందరూ తరలి వెళ్లారు పాండవులు తమ కౌరవులతో జూదములో ఓడిన తర్వాత అడవులకు వెళ్తారు వనమాసం తర్వాత రాజ్యంలో తన భాగాన్ని పొందేందుకు దాయాదులకు పాండవులు పోరాడుతారు అందుకే అందరూ శ్రావణ మాసంలో అందరూ చెట్ల కిందికి వెళ్తారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గాయకుడు, మద్దెల సందీప్, పాలకుర్తి శ్రీకాంత్, గ్రామ గౌడ సొసైటీ అధ్యక్షులు పాలకుర్తి వీరయ్య, మద్దెల సోమయ్య, కొయ్యేటి వెంకన్న, మేడే మాణిక్యం, పాలకుర్తి సుజాత, మద్దెల పద్మ,పాలకుర్తి సవిత,మద్దెల సత్తెమ్మ, కొయ్యేటీ, ఉష,విజిత, సోమనరస, తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఊరుకు సేవ చేయాలని సంకల్పంతోనే ముందుకు వెళ్తున్నాం...!



**కనగల్, ఆగస్టు 10 (జనంసాక్షి)**
సొంత ఊరు సేవ చేయాలని సకల్పంతోనే ఇలాంటి కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకెళ్తున్నామని వేముల ప్రకాష్ గౌడ్ అన్నారు. రేగట్టే గ్రామవాసి స్వర్గీయ వేముల చంద్రమౌళి జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు రేగట్టే ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 80 మంది విద్యార్థులకు టైలు, బెల్ట్ లు, నోటు పుస్తకాలు, పెన్నులు చంద్రమౌళి31 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ సొంత ఊరుకు, కన్నతల్లికి సేవ చేసినప్పుడే మనసు నిండా ఆనందం కలుగుతుందని పేర్కొన్నారు. పాఠశాల హెచ్ఎం జాన్ ఖాన్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఎలాగైతే అన్ని సౌకర్యాలు ఉన్నాయో చంద్రమౌళి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి టై బెల్టు నోటు పుస్తకాలు అందజేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం విద్యార్థులకు చంద్రమౌళి కుటుంబ సభ్యులు భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి కుటుంబ సభ్యులు వేముల మంగతాయమ్మ, వేముల శ్రీలత, గీతాంజలి గౌడ్, శివ కుమార్ గౌడ్, సతీష్ గౌడ్, అమ్మ ఆదర్శ ఫౌండేషన్ చైర్మన్ ఎర్రోళ్ల సురేష్ జానీ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బేచిరాగ్ మాదారం ముత్యాలమ్మ బోనాల వేడుకలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని తిరుమల నగర్ లో గల బేచిరాగ్ మాదారం ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర రావు, డీఎస్పీ ప్రసన్నకుమార్ తో పలువురు ప్రముఖులు, నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ వేడుకల్లో దేవాలయ కమిటీ అధ్యక్షులు మారం వెంకటరెడ్డి,ప్రధాన కార్యదర్శి వల్దాస్ ఏడుకొండలు,ఉపాధ్యక్షులు ఒగ్గు వెంకన్న, కోశాధికారి పరిపూర్ణచారి,మాజీ కౌన్సిలర్లు నిమ్మల వెంకన్న, సలిగంటి సరిత వీరేందర్, హనుమంతరావు, జలంధర్ రెడ్డి,వల్దాస్ రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# తుంగతుర్తి లో ఘనంగా బోనాల పండుగ




**తుంగతుర్తి ఆగస్టు 10 (జనంసాక్షి)**
బోనం సమర్పించిన ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ దంపతులు మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను ప్రజలు ఆనందోత్సవాలతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు ఉదయం అంబలి బోనం సాయంత్రం అమ్మవారికి ఇష్టమైన నైవేద్యాన్ని తలపై పెట్టుకుని పోతురాజు విన్యాసాలతో శివ సత్తుల పూనకాలతో వీధుల గుండా డప్పు వాయిద్యాలతో బోనాలతో ఊరేగింపుగా ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లికి బోనం సమర్పించా రు అంతకుముందు అమ్మవారికి కోళ్లు మేకలు బలి ఇచ్చారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఇందులో వెల్లి ముత్యాలమ్మ తల్లికి ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ సివిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అనిత దంపతులు అమ్మవారికి బోనం సమర్పించారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.